# దొంగల దెబ్బే....!

రచన :
శ్రీ పిల్లా సుబ్బారావుశాస్త్రి

మా ఆవిడకి, పనివాడు గంగడుకి ఒక్క ఘడియకూడా పడదు. గంగడు అదోతరహా మనిషి. ఏపనిచేసినా తగలెడతాడు.

"ఏమిరా! గంటక్రిందట పండిస్తే యిప్పుడొచ్చావు...?"—గంగడిని మా ఆవిడ ప్రశ్నించింది.

"అవునండీ! గంటా పది నిమషాలయింది...!" అంటూ గంగడు తడుముకోకుండా జవాబుయిచ్చాడు.

"ఏడిశావులే....! ఇంతకే వెళ్లేవా....?"

"వెళ్ళకం జేస్తానండీ అమ్మగోరూ....:"

"అబ్బ....! సుశీలవుందా...?"

"వుండకేం జేస్తుందండీ...?"

"ఛీ...! నే చెప్పినది చెప్పేవా...?"

"అండీ...! ఛెప్పకేంజేస్తానండీ...!"

"నోర్మూయ్...! వెధవప్రశ్నలు వేయక జవాబుయివ్వు!—ఏమంధిరా...?"

"ఏమంటుందీ...?"—ఈ జవాబుతో మా ఆవిడచేతిలో చీపురుకట్ట యెత్తింది.

పాపం! గంగడు తల్లిదండ్రులు లేని పిల్లాడు. "పూరుకోవే...!" అంటూ నేను మధ్యకువెళ్ళాను. ఇంకేముంది చీపురు నావీపుమీద పడింది! "చచ్చన్రా! భగవంతుడా!" అని అక్కడ్నుంచి వీధిలోకి వెళ్ళిపోయాను.

ఆరోజునేను న్యూస్‌పేపర్ చదువుకొంటున్నాను వీధివరండాలో. "ఏమండోయ్...!" అనే మా ఆవిడకేకతో ఉలిక్కిపడ్డాను. "ఏం...?" అన్నాను.

"నా చంద్రహారం కానీ తీసారా?" అంటూ అడిగింది మా ఆవిడ,

"లేదే...!...మన గంగడిని పిలువు...!" అన్నాను.

"ఏందండోయ్...!" అంటూ వాడూ నెత్తిమీద గుమ్మడకాయతో ప్రత్యక్షమయ్యాడు.

"ఏరా! నాచంద్రహారం చూశావా...?" మాఆవిడ గంగన్ని ప్రశ్నించింది.

""ఎబ్బే...! అసలునేను సినిమాలు, పికిచరులు చూడనండీ...!"

"ఛీ...! నిన్నెవరు అడిగారు ఆ విషయం...?" మా ఆవిడ విసుక్కుంది.

"మీరేకదండీ...!..." గంగడు అమాయకంగా అన్నాడు.

"అదికాదు! నామెళ్ళో దండరా...!"

"ఎక్కడ పెట్టారూ...?"

"స్నానాలగది గూట్లో...!"

"అక్కడే వుంటుంది!"

"అక్కడ లేదురా...బాబూ...!"

"ఇంతకీ అక్కడపెట్టారో, మరెక్కడన్నా...పెట్టారో!"

"అక్కడే స్నానంచేసేముందు, ప్రొద్దుట పెట్టా."

"ఆఁ ... దొరికిందండీ...!"— ఒక్క చిటుకవేసి అన్నాడు గంగడు.

"ఏదీ...?" అంటూ మా ఆవిడ ఆత్రుతగా అడిగింది.

"మొన్న మాపిటేళ పుల్లాయపేటలో దొంగలు పడ్డారు...! వాళ్లే తీశారు...! ఇది దొంగల దెబ్బే... !!" అని గంగడు అనడంతో మా ఆవిడ "ఛీ వెధవా-! ఇంతకీ నిన్నడగట మేమటి? నాదే పొరపాటు. మొన్నరాత్రి ఎక్కడో పుల్లయ్యపేటలో దొంగలు పడితే ఈవాళ్టి ప్రొద్దుటపెట్టిన హారం ఏమవుతుందిరా...?" అంటూ విసుక్కుంది.

ఇంతలో "అమ్మా! ఇప్పుడు ఎంత బాగుందో...!" అంటూ దాసీది 'హారం'ని కడిగి తుడుస్తూ తీసుకొచ్చింది.

"దొంగలు దొరికేరా...?" అంటూ ప్రశ్నించాడు దాన్ని గంగడు.

## మీకు తెలుసా?

* సూర్యగ్రహం భూమికి 9,30,05,000 మైళ్ల దూరంలో వుంది.
* సూర్యగ్రహంద్యాసము 8,65,000 మైళ్లు.
* చంద్రుడు భూమికి 2,38,857 మైళ్ళ దూరంలో వున్నాడు. చంద్రుడి ద్యాసము 2,160 మైళ్ళు.
* ప్రపంచపు జనాభరోజుకి 60,000 మంది చొప్పున పెరుగుతున్నాదని ఆరోగ్య సమితివారు అంచనావేశారు.
* ప్రపంచంలో పెద్దనది ఉత్తర అమెరికా లోని మిస్సోరి-మిసిసిపి. పొడవు 4,502 మైళ్లు.
* ప్రపంచంలో పెద్దద్వీపం గ్రీన్‌లాండ్ వైశాల్యం 8,27,300చ. మైళ్ళు.
* ప్రపంచంలో ఎత్తయిన భవనం సోవియట్ భవనం. దీనిఎత్తు 1365 అడుగులు



శత దినోత్సవం చేసుకొన్న సారథివారి 'రోజులు మారాయి' లో వహిదా రహమాన్ నృత్యము.